# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

## గురువారం, సెప్టెంబర్13, 2001

**11 శా. స. 5 స. వాల్యూం -- I నంబరు -- 1**

శకసంవత్సరము – **1923**, భాద్ర –**22**

***THURSDAY, THE 13th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- I No. 1
**22 - BHADRA , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( ఐదవ సమావేశము ః మొదటి రోజు )
## గురువారము, సెప్టెంబర్ 13, 2001
## సభ ఉ. 9 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయసూచిక

1. ప్రభుత్వ తీర్మానము

అమెరికాలోని న్యూయార్క్ తదితర నగరాలపై 11.9.2001న తీవ్రవాదులు జరిపిన ఘాతుకమైన దాడిని ఖండిస్తూ

2. సంతాప ప్రతిపాదన

గౌ. సభ్యుడు శ్రీ అన్నె బాబూరావు మృతిపట్ల

--------

## ప్రభుత్వ తీర్మానము

### అమెరికాలోని న్యూయార్క్ తదితర నగరాలపై 11.9.2001న తీవ్రవాదులు జరిపిన ఘాతుకమైన దాడిని ఖండిస్తూ

**SRI N. CHANDRABABU NAIDU :** Madam Speaker , with your permission, I beg to move.

" This House strongly condemns the dastardly attack by terrorists on the World Trade Centre, New York, Pentagon, Washington and other places in the United States, killing thousands of people on 11-9-2001.

This House condemns the mindless attack on humanity and kiling of innocent people. Terrorism anywhere, by anyone, is highly condemnable and it has no place in a civilised society. Every individual and nation should work for eradicating this growing menace. This House expresses its heartfelt sympathies to the bereaved families and hope that the people would have the will and fortitude to face the crisis. "

**MADAM SPEAKER:** Resolution moved .

**శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడుః**-అధ్యక్షా, ప్రపంచం మొత్తానికి ఇబ్బంధి కలిగే విధంగా జరిగింది . ప్రపంచం మొత్తం కంపించే విధంగా ఈరోజు ఈ ఎటాక్ జరిగింది . ఎవ్వరూ ఊహించనటువంటిది, ఎవరి ఊహకు అందని ఎటాక్ ఇది . మనం చరిత్రలో, పుస్తకాలలో, సినిమాలలో కూడా చిత్రీకరించలేనటువంటి విధంగా జరిగింది . ఊహకు అందనటువంటి ఈ ఎటాక్ జరిగింది . అది ఇండియన్ టైమ్ ప్రకారం 7 .15 నిముషాలకు – అమెరికన్ టైమ్ అయితే, 8.45 నిముషాల టైమ్‌లో మొదటి దాడి జరిగింది . అది కూడా న్యూయార్కులో, వరల్డు ట్రేడ్ సెంటర్‌పై ఎటాక్ చేయడం జరిగింది . 9 .00 గంటలకు మళ్లీ రెండవ దాడి ఇంకో టవర్‌పై దాడి చేయడం జరిగింది . 9 .45 గంటలకు పెంటగాన్‌పై దాడి చేయడం జరిగింది . 10 .00 గంటలకు మొత్తం వరల్డు ట్రేడ్ సెంటర్ కుప్పకూలిపోవడం జరిగింది . ఈ ప్రమాదం ఎంతో సీరియస్‌గా వుంది . వైట్ హౌసు, హోంశాఖ, న్యాయశాఖ, సుప్రీంకోర్టు, పెంటగాన్ ఇవన్నీ కూడా వెకేట్‌చేసి , బయటకు వెళ్లే పరిస్థితి వచ్చింది . అంతేకాకుండా రెండవ భవనం కూడా 10. 30 నిముషాలకు కూలిపోవడం జరిగింది . ఐక్యరాజ్యసమితి మొత్తం వెకేట్‌చేయడం – ఇవన్నీ ఆలోచిస్తే ఈ టెర్రరిజం అనేది ఎంత భయానకంగా తయారు అయిందో తెలుస్తున్నది . ఈరోజు మానవజాతికి ఏవిధంగా ముప్పు తెస్తున్నది అనే విషయాన్ని మనమందరం కూడా ఖండించవలసిన అవసరం వుంది . దీనిని గమనించినట్లయితే, ఆ సమయంలో అమెరికన్ ప్రెసిడెంటు కూడా వైట్ హౌసులో వుండలేని పరిస్థితి వుంది . డిఫెన్సు మినిష్టరు కూడా అక్కడ వుండలేని పరిస్థితి ఏర్పడింది . ఆవిధంగా, మనం చూసినప్పుడు, ఫ్లైట్స్‌లో ఎవరు అయితే వున్నారో, వారందరిని కూడా ఎక్స్‌ప్లోజ్ చేయడం జరిగింది . వరల్డు ట్రేడ్ సెంటరులో 50 వేల మంది సుమారుగా పనిచేస్తున్నారు . ప్రతిరోజు ఒక లక్ష 50 వేల మంది – టూరిస్టులుగాని, ఇతరులుగాని, విజిటర్సు వుండేవారు . అంతేకాకుండా ఈ వరల్డు ట్రేడ్ సెంటరులో ఇండియన్స్ కూడా సుమారు 15 – 20 శాతం వుంటారు అని ఒక అంచనా వుంది . నిన్న, ఈరోజు టోటల్‌గా, చూస్తే, ఇవన్నీ ఏవిధంగా జరిగిందో తెలియడం లేదు . ఇంకా, ఏ విధంగా చేయాలని చేస్తున్నారు తప్ప, ఇదమిద్దంగా ఎంత మంది చనిపోయారో, ఇండియన్స్ ఎంతమంది వున్నారు – అవన్నీ వివరాలు ఇంకా తెలియవు . ఇవన్నీ చూస్తుంటె, నేను కూడా నిన్న ప్రధానమంత్రిగారితో మాట్లాడాను . వారితో మాట్లాడినప్పుడు, ఆయన కూడా కొఆర్డినేట్ చేసుకుని, ఇండియన్స్‌కు ఏవిధంగా జరిగింది, తెలుసుకుంటానన్నారు . టోటల్ ఇన్‌సిడెంటును మనం కండెం చేస్తున్నప్పటికి మనవారిని మనం కాపాడుకోవలసిన అవసరం వుంది . ప్రధానమంత్రిగారు మాట్లాడినప్పుడు , బుష్‌తో మాట్లాడి ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేస్తున్నారని ప్రధానమంత్రిగారు చెప్పడం జరిగింది . ఏమి అయినప్పటికీ, ఈ ఇష్యూ అంతా చూసినప్పుడు కొంతమంది ఎవరు అయితే ఉగ్రవాదులు వున్నారో వారు కూడా ఒకసారి వారు కూడా ఉగ్రవాదానికి పోయిన తరువాత, టోటల్‌గా మనం అంతా కూడా ఆ డైరెక్షన్‌లో పోయినతరువాత ఎలాంటి చర్యలకు అయినా , ఎలాంటి పతనానికి అయినా వారు నిర్ణయాలు తేసుకునే పరిస్థితి వస్తుందని అనడానికి ఇది ఉదాహరణ మాత్రమే . కొంత మంది ఉగ్రవాదులు ప్రపంచం మొత్తాన్ని భయభ్రాంతులను చేయడం జరిగింది . ఈరోజు, మనమందరం ఆలోచిస్తే, ఈరోజు ప్రపంచం అంతా కుడా అమెరికన్ సెక్యూరిటి బెటర్ అని అనుకున్నాము . అన్ని దేశాల కంటె, అమెరికాలో అయితే చాలా సేఫ్‌గా వుంటుంది అని

చాలా మంది అనుకున్నారు . ఈరోజు అలాంటి దేశంలో కూడా, ఎవరి ఊహకు అందనివిధంగా ఏర్ క్రాఫ్ట్సను హైజాక్ చేయడం ఎటాక్చేయడం ఎవరూ ఊహించలేరని నేను కూడా తెలియచేసుకుంటున్నాను . ఇవన్ని చూస్తే, అధ్యక్షా, కొన్ని కొన్ని స్టోరీస్లో ఎంత బాధ, ఎంత ప్రాణనష్టం జరిగిందో చూసినప్పుడు అక్కడ పనిచేసే ఒక ఎగ్జిక్యూటివ్ ఇంటికి ఫోన్ చేసి, ఈ బిల్డింగు ఎటాక్ చేసే అవకాశం వుంది – నేను ఏమి అవుతానోనని భార్యకు ఫోన్ చేసి చెప్పడం, మధ్యలో ఫోన్ కట్కావడం జరిగింది. అలాంటి సంఘటనలు కోకొల్లలు జరిగాయి . ఎంత బాధాకరము అంటె – ఇది మానవత్వానికే ముప్పు అని తె లియచేసుకుంటున్నాను . ఈరోజు ప్రజాస్వామ్యంలో మనమందరం వున్నాం . ప్రజల ఆస్థిపాస్తులు కాపాడడం , మానప్రాణాలను కాపాడే బాధ్యత మనమీద వుంది . ప్రపంచం మొత్తంలో తీవ్రవాదసమస్య పెరగడం – ఈ తీవ్రవాద సమస్య ఎక్కడకి దారి తీస్తుందో తెలియదు . ఇది మానవ మనుగడకే ముప్పు తెచ్చే పరిస్థితి వుంది . కాబట్టి, ఈరోజు దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ, ప్రపంచం మొత్తం లో ముక్తకంఠంతో కండెం చేయాల్సిన అవసరం వుంది . మానవత్వంతో ప్రతివారు పూర్తిగా ఖండించవలసిన అవసరం ఉంది . ఆ విధంగా కండెం చేసి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రపంచం మొత్తం జాగ్రత్త లు తీసుకోవలసిన అవసరం వుంది . విజ్ఞతతో ప్రతిఒక్కరు మానవత్వాన్ని కాపాడుకోవాలి . ఆ విధంగా అలాంటి టెర్రరిజాన్ని ప్రతిఒక్కరు కండెం చేయాలని మరొక్కసారి కోరుకుంటూ , ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి (పులివెందల)ః– అధ్యక్షా, నిజంగా అనాగరిక సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఇది .ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున తీవ్రవాదం, ఉగ్రవాదం వెళ్లూనుకుంటున్నది . ఇంత పెద్ద ఎత్తున దాడి చేయగలుగుతుందని – ఎన్నో వేల మందిని పొట్టన పెట్టుకుంటుందని – ఒకే ఒక రోజున ఇలా దాడులు జరగడం, నిముషాలలో దాడులు జరగడం ఇంత మందిని పొట్టన పెట్టుపెట్టుకోగలుగుతుందని ఎవరూ ఊహించలేనిది . రెండవ ప్రపంచ యుద్ధం చూశాం . హిరోషిమా, నాగసాకిపై ఎటాక్స్ చూశాము . హార్బర్పై ఎటాక్సు చూశాము . ఆ యుద్ధంలో వేలాదిమంది, లక్షలాదిమంది చనిపోయిన విషయాలు మనం విన్నాం . కాని, అప్పటినుండి మళ్లి మళ్లి ఇటువంటి విషయాలు జరుగకూడదని ప్రపంచానికి చెందిన ప్రతి దేశం కూడా కళ్లు తెరిచి నాగరిక సమాజంలో – ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా ముందుకు వెళ్లాలనే ఆలోచనచేయడం జరిగింది . ఆలోచనలో పోటీ వుండాలి తప్ప ఒకరి భూమి ఒకరు ఆక్రమించుకోవడం, లేకపోతే, ఒకరి రాజ్యాన్ని మరొకరు ఆక్రమించుకోవాలనే ఆలోచనలు ఎట్టి పరిస్థితిలో చేయకూడదని మొత్తం ప్రపంచ దేశాలన్ని కలిసి ఒక మంచి ఆలోచన చేసి, ప్రపంచ దేశాలన్నిటితో కొన్ని సంస్థలను ఏర్పాటు చేసుకుని, ఆవిధంగా మానవాళికి మేలు అయిన పద్ధతిలో తీర్చిదిద్దుకోవాలని మనం చూస్తుంటె, అధ్యక్షా, కొన్ని దేశాల్లో టెర్రరిజం అనేది వారి సిద్దాంతం అయిపోయింది .

ఉ. 9.40

ఉగ్ర వాదం, తీవ్రవాదం అనేది అంతరాంతరాలలో ఇంకిపోయింది. కాశ్మీర్లో ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము అంటే దీనికి కారణం తీవ్రవాదం, ఉగ్రవాదమే. కాశ్మీర్ భారత భూభాగంలో ఉంది అనేది చరిత్ర నిర్వివాదంగా చెప్పింది. సత్యం. కానీ ఇప్పటికీ 50 సంవత్సరాలు పూర్తయినా కానీ ఇంకా కూడా కాశ్మీర్కు మాకు సంబంధం ఉందనో, కాశ్మీర్ దేశం మాది అనో కొంత మంది, కొన్ని విదేశీ సంస్థలు ఆ విధమైన ఆలోచనతో ముందుకు పోతున్నట్లు తీవ్రవాద చర్యలు చూస్తుంటే స్పష్టం అవుతున్నది. వారికి వత్తాసు పలుకుతున్నాయి కొన్ని దేశాల ప్రభుత్వాలు. ఇది చాలా భయంకరమైన విషయం. ఎప్పుడయినా సరే, తీవ్రవాదులకు, వారి ఆలోచనలకు, సిద్ధాంతపరమైన ఆలోచనలకు, వారికి కావలసిన విధంగా పెద్ద పెద్ద దేశాలు వారికి అంగ బలం, ఆర్థిక బలం ఇస్తే, ఎంత దూరమైనా వెళ్లి, ఎన్ని రకాల విధ్వంసాలకయినా మొత్తం జాతిని గురిచేస్తాయనే దానికి ఇంత కంటే భయంకరమైన ఎక్స్ప్లోజన్ రాదు అని అనుకుంటున్నాను. దాదాపుగా 30 వేల నుండి 40 వేల మంది వరకూ చనిపోయిన వారు ఉన్నారు. భారత దేశ సంతతికి చెందిన వారు, ఆంధ్రప్రదేశ్కు చెందిన వారు వేల సంఖ్యలో ఉన్నారని అంటున్నారు. అంత భయంకరంగా

చనిపోతారని విమానం హైజాక్ అయిన తరువాత కూడా బహుశా వారు ఊహించి ఉండరు. హైజాక్ అయిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే విమాన చోదకుడు –పైలెట్ స్వయంగా విమానం తీసుకుపోయి, భవనాల మీదకు దాడి చేస్తారని, విమానాలతో భవనాలు ఛిధ్రం చెయ్యడానికి ప్రయత్నం చేస్తారని, ఉన్నట్టుండి అందరూ చనిపోతారనే ఆలోచన విమానంలో గల వారికి హైజాక్ అయిన తరువాత కూడా వచ్చి ఉండదు. ఇది మానవత్వానికి, ఉగ్రవాదానికి మధ్య జరుగుతున్న పోరాటం. 99.9 శాతం మానవత్వానికి, నాగరికానికి సంబంధించిన ప్రకారం మానవులంతా చక్కటి శాంతి భద్రతలను కోరుకుంటున్నారు. ఎట్టి పరిస్థితులలోను సమాజంలో అన్నిటి కంటే ముఖ్యమైనది శాంతి భద్రతలు. ఇప్పుడే కాదు, ఇంతకు ముందు గల సమాజంలో కూడా కోరుకున్నది అదే. కొండ రాజులు కానీ అక్కడ గల చిన్న చిన్న గ్రూపులు ఏర్పాటు చేసుకున్న అటవిక సామ్రాజ్యంలో కానీ మొదట వారంతా కోరుకున్నది శాంతి భద్రతలు నెలకొని ఉండాలనేదే. 21 వ శతాబ్దంలోకి అడుగు పెట్టిన తరువాత కూడా ఇంత భయంకరమైన చర్యలు జరుగుతున్నాయంటే, దీనిని మనందరం అత్యంత తీవ్రంగా ఎదుర్కోవలసిన అవసరం, ఖండించవలసిన అవసరం ఉంది. తీవ్ర వాదులు చేస్తున్న ఈ చర్యలను, వారి సిద్దాంతాలను వారు తప్పకుండా పునరాలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అమాయకులైన ప్రజలను చంపడం వల్ల వారికి వచ్చేదేం ఉండదు. ఇదేం వారి గొప్పతనం కాదు. లాడెన్ అనే పెద్దమనిషి ఉన్నట్లు కొందరు అంటున్నారు. ఆయన చర్యలని కొందరు అంటున్నారు. ఆయన మాత్రం ఈ చర్యలకు కారణం తాను కాదని అన్నాడు. అయితే ఈ చర్యను చేసిన వారిని తాను మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నానని, గొప్ప చర్య అని అంటున్నారు. ఇంత కంటే అన్యాయమైన విషయం మరొకటి ఉంటుందా? నిజంగా అదేం గొప్పదనం కాదు. పిరికిపంద చర్య. దీనిని మనమందరం ముక్తకంఠంతో ఖండించాలి. తీవ్రవాదానికి గురి అయిన వారికి మనందరం నిలబడి వారికి అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలి. ఎప్పుడయినా తీవ్రవాదుల చర్యలకు వ్యతిరేకంగా మనం నిలబడి, అవసరమయిన మేరకు త్యాగాలు చెయ్యడానికి మనం నిలబడాలి. బ్లాక్‌మెయిలింగ్ ట్యాక్టిక్స్ కానీ అదే విధంగా ప్రజలను భయభ్రాంతులను చేసి కావలసిన తమ పనులను సాధించుకోవడానికి కానీ, కరడు కట్టిన తీవ్రవాదులను విడిపించుకోడానికి కానీ ఈ రకమైన చర్యలు అప్పుడప్పుడు చేస్తున్నారు. ఇటువంటి చర్యలకు మనం ఈల్డ్ కారాదు. వీటిని తప్పకుండా ఎదుర్కోవాలి. రాజకీయాలకు అతీతంగా నిలబడాలి. రాజకీయాలను ప్రక్కకు పెడదాము. తప్పకుండా తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడి మనందరం దానిని వ్యతిరేకిద్దాము. తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రయత్నం చేద్దాము. మా కాంగ్రెస్ పార్టీ తరపున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, మొన్నటి రోజున సాయంత్రం హైదరాబాదు సిటీలో కరెంటు లేదు. టి.వి న్యూస్ మనకు లేదు. మా ప్రక్కనే గల టి.వి కేంద్రంలో అక్కడి వారు ఈ విధంగా జరిగిందని చెప్పడం జరిగింది. ఆ సీన్స్ చూసినప్పుడు వళ్లు జలదరించింది. తీవ్రవాదం ఏ రకంగా ఉంటుంది, ఎట్లా ఉంటుంది అంటే, వారికి ఒక మంచి కానీ మానవత్వం కానీ లేదు అనడానికి మొన్న జరిగిన సంఘటన కళ్లకు కట్టినట్లు కనిపించింది. తీవ్రవాదాన్ని మనం, మన సభ్య సమాజం అంతా కూడా ఖండించవలసిన పరిస్థితి ఉంది. తీవ్రవాదం, మొదటగా మన స్వేచ్ఛను, స్వతంత్ర్యాన్ని హరిస్తుంది. కొద్ది మంది అరాచక శక్తులు కలసికట్టుగా, ఏ దేశంలోనయినా సరే, ఎవరయినా సరే ఎదిరిస్తాము, అరాచకాన్ని సృష్టిస్తాము అనే పద్ధతిలో ఈ రోజున జరిగే ప్రయత్నాల వల్ల కనిపిస్తున్నది. మన దేశంలోకూడా ఇదేం క్రొత్త కాదు. తీవ్రవాదానికి గురై, ఇద్దరు మాజీ ప్రధానులను మనం పోగొట్టుకున్నాము. చివరకు మన అసెంబ్లీలో ఉండే వారిని, మంత్రి మాధవరెడ్డిగారిని పోగొట్టుకున్నాము. మీ స్థానంలో ఉండే స్పీకర్ శ్రీపాదరావుగారిని మనం పోగొట్టుకున్నాము. ఈ రకంగా తీవ్రవాదుల చర్యల వల్ల అనేకులను మనం పోగొట్టుకున్నాము. పై నుండి క్రింది వరకూ చూస్తే, ప్రతి రాష్ట్రంలో ఏదో పేరుతో ఈ రోజున తీవ్రవాదం పెచ్చుమీరుతున్నది. కాశ్మీర్‌లో గల తీవ్రవాద సంస్థలు, అక్కడ గల ఆడవారిని కంపల్సరీగా బురఖాలు వేసుకోవాలని, బొట్టు పెట్టుకోరాదని, పైన కండువా వేసుకోవాలనేటటువంటి ఆంక్షలను పెడతూ, వాటిని పాటించకపోతే ఎవరినయినా, ఏమయినా చేస్తాము అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. కాశ్మీర్‌కు వచ్చే టూరిస్ట్‌లను, మన దేశం వారినే కాకుండా, విదేశాల నుంచి వచ్చిన వారిని కూడా కిడ్‌న్యాప్ చేసి, తీసుకుపోయే పరిస్థితి అక్కడ చూస్తునాము. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పిస్తాము, ఈ జాతిని ముందుకు తీసుకుపోతాము,

అందుకు చెయ్యవలసిన మంచి పని ఏదయినా చేస్తాము అనే ఉద్దేశంతో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పిలుపునిచ్చి, అక్కడ పని చెయ్యడానికి వెడితే, కిడ్‌న్యాప్ చేసిన సందర్భాలు చూస్తున్నాము. అదే రకంగా పంజాబ్‌లో ఖలిస్తాన్ తీవ్రవాదులు, అదే విధంగా మన వద్ద నక్సలైట్స్ అనే పేరుతోను తీవ్రవాదులు పెరుగుతున్నారు. దీనిపై రాజకీయాలకు అతీతంగా పోరాటం చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ తీవ్రవాదులకు లాజిక్ కానీ, రిథం కానీ , ఒక పద్ధతి కానీ ఏదీ ఉండదు. ఆవతలి వారిని భయపెట్టడం కోసం ఏమయినా చేస్తాము,చెయ్యగలము అనే ఆలోచనతో అమాయకులను భయపెట్టి, ప్రాణాలు తీస్తాము అనే పద్ధతిని వారు అవలంభిస్తున్నట్లు కళ్లకు కట్టినట్లుగా కొట్టవచ్చినట్లు కనిపించింది.

ఉ. 9.50

ఆ చేసినటువంటి, అప్పుడు వారు అవలంభించినటువంటి పద్ధతి కాని చూస్తే ఎవరికి సేఫ్టీ ఉంది, ఎక్కడ సేఫ్టీ ఉంది అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. మొత్తం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన అమెరికా అధ్యక్షులు, మిగతా వారు దాక్కున్నారు, అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లారు అన్న వార్తలు వింటున్నప్పుడు ఇంకా మనకు సేఫ్టీ ఎక్కడ అన్నది అందరి ముందు ఉన్న ప్రశ్న. కాబట్టి ఈ యొక్క ఉగ్రవాదాన్ని ముక్త కంఠంతో అందరూ ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది దీనిని రాజకీయాలకు అతీతంగా వీరితో పోరాటం చేయవలసిన అవసరం ఉందని చెప్పి మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా సరే ప్రపంచ దేశాలలో ఎవరైతే ప్రజాస్వామ్య విధానాన్ని నమ్ముతున్నారో వారందరూ కలసి కట్టుగా ముందుకు రావాలని ఉగ్రవాదాన్ని ఎదిరించాలని కోరుతున్నాను. డైరెక్టుగా గాని, ఇన్‌డైరెక్టుగా కాని ఉగ్రవాదాన్ని బలపరచే వారిని, ఉగ్రవాదాన్ని సమర్థించే వారిని, వారికి సహకరించే వారిని ఎవరినైనా సరే వారిని అందరినీ కూడా మనం ఎదిరించవలసిన అవసరం ఉంది. వారిని కట్టడి చేయవలసిన అవసరం ఉంది. ఉగ్రవాదులు రకరకాల పేర్లతో చెలామణి అవుతున్నారు. మన దగ్గర ఐఎస్ఐ వారు క్రిస్టియన్స్‌కు, మిగతా సొసైటీ పీపుల్‌కు డిఫరెన్సెస్ తేవాలని ఏ రకంగా చేశారో మన అందరికీ తెలుసు. రాష్ట్రంలో, దేశంలో ఎవరైతే టెర్రరిస్టులకు బలం ఇచ్చి, టెర్రరిజాన్ని క్రియేట్ చేస్తున్నారో వాటిని కూడా అందరమూ ఖండించవలసిన అవసరం ఉంది. అదే సమయంలో మనం, మిగతా వారు, పొరుగు దేశాల వారు కూడా ఐఎస్ఐ ఉగ్రవాదులపైన, ఉగ్రవాద సంస్థలపైన రాజకీయాలకు అతీతంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని, దానికి అందరూ సహకరించాలని మనవి చేసుకుంటున్నాను.

ఈ రోజు అమెరికాలో, ప్రాణాలు పోగొట్టుకున్న అమాయకులు ఎవరైతే ఉన్నారో వారికిభారతీయ జనతా పార్టీ (లెజిస్లేచర్) తరఫున నా యొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఆ దేశంలో ఉన్న నాయకులకు సరైన శక్తిని, బలాన్ని ఆ భగవంతుడు వారికి ఇవ్వాలని కోరుతున్నాను. వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అన్ని దేశాలతో కలసి కట్టుగా ముందుకు రావాలని ఈ సందర్భంగా వారిని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, a ghastly incident took place, in which a plane rammed into World Trade Centre. One aircraft went and deliberately crashed in Pentagon and one aircraft was blown in mid air of Pennsylvania. These are acts of violence in which innocent people have lost their lives. Our party totally condemns this sort of violence. But I am surprised by the resolution which has been moved by the Leader of the House. In my opinion, Chandrababu Naidu, Chief Minister of A.P., is the shining star of Indian politics. Usually, these matters are dealt in Parliament because foreign affairs …

(Interruptions from Treasury Benches)

You cannot even tolerate little criticism of your leader. These matters are usually dealt in Parliament Foreign affairs and defence are subjects which have been given to the Indian Parliament. But the Hon'ble Speaker has all the discretionary powers and I cannot question her wisdom.

The point which I want to make is that what is the value of human life? Is one human being's life has more value than a person living in another part of the world? No doubt, all of us across the House condemn violence. When Bill Clinton visited Hyderabad, 15-25 Indians were massacred in Udhampur. The Chief Minister could have moved a resolution then. We had a bomb blast at Jammu railway station and the Chief Minister could have moved the resolution then. Thousands of people are dying in our country due to floods and drought. Our country stands for the case of Palestinians and in the last seven months more than forty thousands of people have been killed by Israel terrorists. Similarly, in the last eight years more than four lakh infant children have died in Iraq because of economic sanctions.

(Interruptions from Treasury Benches)

Madam Speaker, I have to address you. I have started my speech with the killings in Kashmir. It is very unfortunate that whenever a Muslim stands up to speak, the Hon'ble Members from T.D.P., are interrupting. Kashmir is an integral part of India. This is not my opinion alone but this is the opinion of thirty crore Muslims in the country.

More than four lakh people have been killed in Iraq because of lack of medicines and people are dying due to lack of food to eat. More than four lakh Muslim women were raped in Bosnia. Where was the international community? We should condemn all forms of violence. The Chief Minister moved a resolution because thousands of people lost their lives in this carnage. The relatives of the families who are working there have not been able to contact them. What is the point in not condemning the killings of Palestinians who have been killed by the bullets of Israel? They are also human beings. A child that is dying in Iraq is also a human being. A woman who has been raped in Bosnia is also a human being. Let there be justice in international community and it cannot place a higher value or premium for human life. We have to condemn all sorts of violence. I request the Hon'ble Chief Minister to kindly incorporate in the resolution about the killings which have been perpetrated by Israel Government against the Palestinians.

(Interruptions from Treasury Benches)

It is very unfortunate that a Member from T.D.P., is raking up old issues. I was not borne in Razakars' movement. May be you have seen it. I was borne in free India. I have taken oath to uphold the Constitution of India. The Hon'ble Member from T.D.P., wants me to talk about Razakars' movement. Let the Leader of the House control his Member. When the issue has been brought here, it is open for me to speak on all the aspects.

I request the Hon'ble Chief Minister to kindly incorporate in the resolution about the killings of Palestinians and what is happening in Iraq etc. I totally condemn this sort of violence, which killed thousands of innocent people in New york and hundreds of people in Pentagon, which is supposed to be the safest place. From the bottom of my heart, I totally condemn the bombings at Pentagon and plane crash on the towers of World Trade Centre.

ఉ 10.00

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) :- అధ్యక్షా, ఒక వైపు ప్రపంచ శాంతి, అణుబాంబు నిర్మూలనా ప్రయత్నాలు జరుగుతున్న ఈ రోజులలో అగ్ర రాజ్యంగా వున్న అమెరికాలోనే మొన్న రాక్షస చర్య జరగడం ఎలా వున్నదంటే తన కళ్లలో తన వ్రేలే పెట్టుకున్నట్లు అమెరికా విమానాలనే హైజాగ్ చేసి అమెరికాలోని ముఖ్య పట్టణాన్ని ధ్వంసం చేసి వేలాది మంది ప్రాణాలకు ముప్పు తీసుకురావడమే గాకుండా ఎంతో మందిని క్షతగాత్రులను చేసిన ఈ చర్యను, ఈ దుర్మార్గమైన మారణ హోమాన్ని మా

సిపిఐఎం పార్టీ పక్షాన ఖండిస్తున్నాము. ప్రత్యేకించి దేశ భద్రతను ప్రక్కన పెట్టి ఉగ్రవాద చర్యలకు ఊతం నిచ్చే ఏ విధానమైనా సరే దానికి ఏ దేశాలు పూనుకున్నా సరే వాటినన్నిటిని నెమరు వేసుకుని మరల పునరావృత్తం గాకుండా చూడవలసిన అవసరం వున్నదని తెలియజేస్తున్నాను. ఈ రోజు అణుబాంబులు, ఆయుధాలు దేశాన్ని రక్షించ లేవు. అప్రమత్తత చాలా అవసరం. దానితో బాటు ఒక జాతి మరొక జాతితో దోపిడీకి గురి అవడం కానీ, హింసింపబడడం కానీ సరైనది కాదని, ఈ ఘటన ద్వారా మనందరం ఖండించవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. ప్రత్యేకించి గతంలో జరిగినవి కానీ, నిన్న జరిగిన ఈ దుర్మార్గ రాక్షస చర్యలు కానీ మరల పునరావృత్తం గాకుండా వుండాలని కోరుతున్నాను. దేశంలో కానీ, ఇతర దేశాలలో కానీ కొన్ని శక్తులు వాళ్ల స్వలాభం కోసం వాళ్లకున్న ప్రత్యేకమైన ఇంట్రెస్ట్‌తో చేస్తున్న స్వార్థపూరిత చర్యల వలన ఈ రకమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఏదైనా సరే మనం ప్రపంచ శాంతిని కోరవలసిన వాళ్లం. ఒక మనిషిని ఒక మనిషి, ఒక జాతిని ఒక జాతి హింసింపరాదని, సభ్య సమాజం తలెత్తుకునే విధంగా చూడవలసిన అవసరం వున్నది. ఈ రకమైన చర్యను ఖండించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ప్రత్యేకించి ఈ రకమైన చర్యలు జరగడం సరైనది కాదని మనవిచేస్తూ మా సిపిఐఎం పార్టీ పక్షాన మా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: మేడమ్ స్పీకర్, మొన్న 11 వ తారీఖున అమెరికాలోని రెండు ముఖ్య నగరాలలో, ప్రపంచ వ్యాప్తంగా మనందరిని దిగ్భ్రాంతిని కలుగజేసే విధంగా తీవ్రవాదులు దాడులు చేశారు. ఆ దాడిలో కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోవడం మనమందరమూ చూశాం . తీవ్రవాదుల చర్యల మూలంగా దేశంలో చాలా విధాలుగా ఎంతో నష్టపోతున్న వ్యక్తులలో మనం ఒకరం . అనేక సంఘటనలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఇంకా జరుగుతూనే వున్నాయి. కొంత మంది వ్యక్తులు, కొన్ని సంస్థలు సొంతంగా తమ ఎజెండాలను ఫిక్స్ చేసుకుని వాటిని అమలుజేయడానికి, మేము చెప్పినదే కరెక్ట్, మేము చెప్పే విధంగా మీరంతా నడుచుకోవాలనే విధంగా ప్రవరిస్తూ వుంటారు. ఈరోజు అమెరికాలో జరిగిన సంఘటనను మనం ఒకసారి విశ్లేషించినట్లయితే ఇది ఏదో రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదు. కొన్ని సంస్థల మధ్య ఏర్పడిన భేదాభిప్రాయం కాదు. సివిలియన్స్‌తో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళుతున్న విమానాన్ని తీవ్రవాదులు దారి మళ్లించి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, పెంటగాన్ లపై దానితో దాడి చేయించిన సంఘటనలో అమాయకులైన సివిలియన్స్ ఏవిధంగా బలి పశువులయ్యారో దాన్ని మనం ఇక్కడ ముఖ్యంగా ఆలోచన చేయాలని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇటీజ్ నాట్ ఎ వార్ బిట్వీన్ నేషన్స్ . యుద్ధాలలో ఎన్నో లాభనష్టాలు జరుగుతుంటాయి. కాని ఇది ఒక యుద్ధం కాదు, ఇది ఒక టెర్రరిస్ట్ యాక్టివిటీ . ఒక దేశాన్ని, ఒక జాతిని అందులో డెమోక్రటిక్‌గా ఎలెక్ట్ అయిన ప్రభుత్వాలను ఏవిధంగా బ్లాక్‌మెయిల్ చేయడానికి ఈ సంస్థలు, ఈ వ్యక్తులు ప్రవర్తిస్తూ ఇటువంటి మెథడ్స్‌ను వాడుతుంటారో చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఈరోజు యావత్ భారతదేశం కాకుండా ప్రపంచ దేశాలన్నీ కూడా ఖండించదగ్గ తీవ్రమైన సంఘటన ఇది. సాధారణంగా ప్రజాస్వామ్యంలో భేదాభిప్రాయాలు, సమస్యలు వస్తుంటాయి. వాటి పరిష్కారానికి మార్గాలు కూడా వుంటాయి. కాని ఈవిధంగా మేము చెప్పిందే మీరు వినాలనే ధోరణిలో ఈ తీవ్రవాద సంస్థలు పని చేయడాన్ని చాలా తీవ్రంగా ఖండించవలసిన అవసరం వున్నది. ఈవిధమైన సంఘటలను మనం ఒకసారి విశ్లేషించి చూసినట్లయితే మనకు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఈ దేశంలోనే కాదు, అనేక దేశాలలో కూడా వున్నాయి . మనకున్న బౌండరీస్‌వల్ల గాని, మనకున్న అనేక సామాజిక, ఇతర సమస్యల వల్ల ఎప్పటికప్పుడు మనం సఫర్ అవుతూనే వున్నాం . వీటిని అందరూకూడా రాజకీయాలకు అతీతంగా ఏకత్రాటిపై ఎదుర్కోవలసిన అవసరం వున్నది. ఇక్కడితో ఇది ఆగిపోతుందని మనం అనుకోవడం లేదు. ఇంకా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగడానికి అవకాశాలున్నాయి. కొంతమంది కొన్ని వేల మందిని ఏవిధంగా చంపగలుగుతారో, ఒక పటిష్టమైన ఆర్థిక వ్యవవస్థను కుప్ప కూల్చగలుగుతారో, ఒక రాజకీయ వ్యవస్థను ఏవిధంగా కుప్పకూల్చగలుగుతారో, వాళ్ల శక్తి ఏమిటో మనం ఒక సారి ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం వున్నది. ఎంతో కష్టపడి కోట్లాది ప్రజానీకం ఒక వ్యవస్థను నిర్మించుకున్నారు. మానవ జాతికి డెమోక్రటిక్ వ్యవస్థ చాలా కీలకమైనది. ఈరోజు యావత్

ప్రపంచమంతా ఈ డెమోక్రసీ దిశలో పయనిస్తోంది. ఆవిధంగా రెండో ప్రత్యామ్నాయం లేని పరిస్థితుల్లో, ప్రజాస్వామ్య పునాదులను గట్టిగా వేస్తున్న పరిస్థితుల్లో తీవ్ర వాద సంస్థలు ఆ యొక్క పునాదులను కదలిస్తున్నాయనే విషయాన్ని మనం మరచిపోవద్దని మీకు తెలియజేస్తున్నాను .

ఉ.10.10

యుద్ధ సమయంలో ఇటువంటి సంఘటనలు జరుగుతే మనం యిక్కడ పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. It is not a war between the nations. It is purely a terrorist activity which has to be condemned. దీన్ని అదుపు చేయవలసిన అవసరం వుందని మీకందరికీ తెలియజేస్తున్నాను.. ఇది కేవలం అమెరికా పైననో , మరొక దేశం పైననో జరిగిన సంఘటన కాదు. ఇది యావత్ మానవ జాతిపైన జరిగిన సంఘటన. దీన్ని మనమంతా ముక్త కంఠంతో ఖండించవలసిన అవసరం వుందని తెలియజేస్తూ, గౌరవముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*SRI P. LAKSHMAIAH (Jangoan) : Madam Speaker, it is not a war attack. Today it is New York and Washington after Pearl Harbour, Hiroshima and Nagasaki. It is not just an attack or war on New York and Washington. But it is an act of war on mankind and its civilization by those very few who do not believe in the establishment of principles of governance and civilization. Human mind is the greatest gift and creation of God in this universe. It has put man on the Moon. It has created all what you have today and it can destroy every thing. I only pray that the same mind works to establish peace. Let the web of friendship among all men and women be spurn with the silken threads of love, affection and kindness. I am very happy if the same human mind works for eliminating inequalities and driving away diseases and human suffering. I condemn this act. May God bless us all.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, సెప్టెంబర్11 వ తారీకునాడు వరల్డ్ పీస్ మార్చ్‌ను యునైటెడ్ నేషన్స్ ఆధ్వర్యంలో అనేక సంస్థలు జరుపుకోవలసి వుంది. ఆరోజు భూగోళంలోని కొన్ని దేశాలకు యింకా రాత్రి గడిచి ఉదయం రాలేదు. అదే రోజు ఈ దురదృష్టకర సంఘటన జరిగింది . ఇంతకుముందు కూడా యిటువంటి సంఘటనలు ఒకటి రెండు జరిగిన మాట వాస్తవం . ఎరోప్లేన్స్ ద్వారా బిల్డింగ్స్‌ను ఢీకొట్టడం అనే చిన్నపాటి టెర్ర రిస్ట్ చర్య ఆనాడు జరిగింది. అనాలోచితంగా కానివ్వండి, బుద్ధిపూర్వకంగా కానివ్వండి ప్రయాణీకులతో కూడిన విమానాలతో వారు తాము అనుకున్న టార్గెట్ పైన క్రాష్ చేయడం జరిగింది. ఇది వారి టెర్రరిస్ట్స్ యాక్ట్స్‌లో ఒక భాగం అనేది ప్రపంచంలోని అన్ని సంస్థలకు తెలుసు. సివిలియన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను, ప్యాసింజర్స్ అందులో వుండగా హైజాక్ చేసి జనసమర్థం వున్న ఒక బిల్డింగ్‌ను, అధిక సంఖ్యాకులు చనిపోవాలనే ఒక వికృత వుద్దేశంతో , ఒక డయబాలిక్ యిన్‌టెన్షన్‌తో ఢీకొట్టడం అనేది ప్రపంచ చరిత్రలో ఇదే మొదటిసారి అని అనుకోవాలి. బిల్డింగ్స్‌ను పడగొట్టడం అనేది కొత్తేమీ కాదు. మనం బొంబాయిలో కొంతకాలం క్రితం దీన్ని అనుభవించాము. తాము అనుకున్న సిద్ధాంతాలను ,ప్రత్యక్షంగా, ప్రజలను ఒప్పించి ప్రజాస్వామిక మార్గాలలో సాధించలేని వారు ఈవిధంగా డొంకదారిలో సాధించడం కోసం, పిరికిపందల్లాగా ఇటువంటి ఘాతుక చర్యలకు పాల్పడడం గర్హ నీయం . మనం చరిత్రలో ఇటువంటివి అనేకం చూస్తున్నాము. ఎన్నో అసాసినేషన్స్ జరిగాయి. ఇటువంటి టెర్రరిస్టు చర్యలకు బలయిన ఇద్దరు ప్రధానమంత్రులు మనకు వున్నారు. మనకు దగ్గరలో వున్న శ్రీలంకలో కూడా అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో కూడా ఇటువంటివి అనేకం జరుగుతున్నాయి. మొన్న అమెరికాలో జరిగిన సంఘటనలో వేలాదిమంది ప్రజలు చనిపోయారు. The attack was aimed at the very civilization and at the very principles of Democracy. డెమోక్రసీలో అన్ని రకాల వారికి స్థానం వుంటుంది. వివిధ అభిప్రాయాలకు విలువ వుంటుంది. ఈ ప్రజాస్వామ్యంలో మనం గ్లోబల్ విలేజ్ కాన్‌సెప్ట్ వైపు ప్రయాణం చేసేటప్పుడు ట్రావెల్ రిస్ట్రిక్షన్స్ చాలావరకు తగ్గుతున్నాయి. దూరాలు తగ్గి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ప్రజలు దగ్గర అవుతున్నారు. ప్రైవసీ రైట్‌ను

* An asterisk mark before the name indicates confirmation by the Member

కాపాడుకుంటున్నాము. మన ఫ్రీడంను కూడా మనం కాపాడుకుంటున్నాము. వీటినే వాడుకొని, ఏ విలువలైతే చాలా ముఖ్యమని భావించి వాటికోసం మనం శతాబ్దాల తరబడి పోరాడి సాధించామో, ఏ రకంగా ఈనాడు మానవ నాగరికతను ముందుకు తీసుకుపోతున్నామో, ఆ విలువలనే వాడుకొని, వాటిని దెబ్బతీసే విధంగా వారు ప్రవర్తించడం అనే దానికి ఇది ఒక ముఖ్య ఉదాహరణ అని తమ ద్వారా ఈసభకు తెలియజేస్తున్నాను. అయితే అన్ఈక్వివోకల్గా ఎటువంటి అరమరికలు లేకుండా , ఇది ఒకే ప్రాంతానికి కాకుండా అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తోంది. మన దేశంలోనే కాకుండా, అనేక దేశాల్లో టెర్రరిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. దేశాల మధ్య ఎన్నో విబేధాలు వుంటాయి. ఒక దేశంలో జరిగే దాన్ని, మరొక దేశం వారు పట్టించుకోకపోవడం మూలంగా , అనేక యిబ్బందులకు వివిధ దేశాల వారు గురికావడం జరుగుతోంది. కొన్ని సమస్యలు ఒక్క దేశానికి మాత్రమే పరిమితం కావు. అవి ప్రపంచమంతా వ్యాపిస్తున్నాయి. దీనికి డ్రగ్స్ను ఉదాహరణగా తీసుకుందాము. ఈ డ్రగ్ బిజినెస్ అనేది ప్రపంచ వ్యాప్తంగా పెరిగినప్పుడు ప్రపంచ కమ్యూనిటీ ఏవిధంగా రెస్పాండ్ అయి దాన్ని టేకిల్ చేయడం జరిగిందనేది ఒకసారి చూద్దాము. అన్ని దేశాల వారు కలిసి ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించి , యునైటెడ్ నేషన్స్ ద్వారా దాన్ని ఒప్పించి , మానవాళి అంతా ఏకమై డ్రగ్స్పైన యుద్ధ ప్రాతిపదికన యుద్ధాన్ని ప్రకటించడం జరిగింది. అదే విధంగా ఈ రోజు ఈ పెనుభూతమైన టెర్రరిజం నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నా, మానవతా విలువలను కాపాడాలన్నా, ప్రపంచ దేశాలన్నీ ఏకమై , టెర్రరిజం ఏ రూపంలో వున్నా దాన్ని సమూలంగా నిర్మూలించడం కోసం ప్రయత్నం చేయాలి. దీనికి సంబంధించి మన భారతదేశం తీసుకునే చర్యలన్నింటికి మనం మద్దతు యివ్వాలి. అందుకు పూర్తి సహకారం యివ్వాలని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: I associate myself with the sentiments expressed by the Hon'ble Members and offer my condolences . Now the question is;

" This House strongly condemns the dastardly attack by terrorists on the World Trade Centre, New York, Pentagon, Washington and other places in the United States, killing thousands of people on 11-9-2001.

This House condemns the mindless attack on humanity and kiling of innocent people. Terrorism anywhere, by anyone, is highly condemnable and it has no place in a civilised society. Every individual and nation should work for eradicating this growing menace. This House expresses its heartfelt sympathies to the bereaved families and hope that the people would have the will and fortitude to face the crisis. "

(Pause)

The resolution was adopted

ఉ.10.20

## సంతాప ప్రతిపాదన

## గౌరవ శాసనసభ్యులు శ్రీ అన్నే బాబూరావుగారి మృతిపట్ల

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా,

" ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ అన్నే బాబూరావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

మేడమ్ స్పీకర్:- ప్రతిపాదించబడినవి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :-అధ్యక్షా, అన్నే బాబూరావుగారు దీర్ఘకాలంగా అస్వస్థతులుగా ఉండి, జూన్,31వ తేదీన హైదరాబాద్‌లో ఒక ప్రయివేట్ హాస్పిటల్‌లో మరణించారు. ఆయన తీవ్ర గుండెపోటుకు గురయినపుడు, ఆయన్ని హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు తీసుకొని రావడం జరిగింది. ఆ తరువాత రెండు నెలలుపాటు హాస్పిటల్‌లో ఉంచి, డాక్టర్లు విశ్వప్రయత్నం చేసినప్పటికీ, ఆయన చనిపోవడం జరిగింది. ఆయన వయస్సు 63 సంవత్సరాలు. బాబూరావుగారికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన చనిపోయేటప్పటికీ వారు కృష్ణా జిల్లా ఉయ్యూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1985,1994,1999 సంవత్సరాల్లో మూడుసార్లు అదే నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన రాజకీయాలకు రాక మునుపు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులో ఇంజనీరుగా పనిచేసేవారు. తొలుత,1981వ సం .లో ఉయ్యూరు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. అదే మాదిరిగా శ్రీ కనకదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానపు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా 18 నెలలపాటు పనిచేశారు.

బాబూరావు గారు చాల మెత్తని మనస్సుగల వారు. మృదుభాషి, శాంతస్వభావుడు. ఆయన ఏనాడు వివాదాలకు దూరంగా ఉండేవారు. వివాదాలకతీతంగా ఆయన పనిచేయడం జరిగింది. ఆయన బాగా చదువుకున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం , బడుగు, బలహీన వర్గాల వారి కోసం , శ్రామికుల కోసం నిరంతరం పాటుపడ్డారు. ఆ విధంగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తూ, రైతుల శ్రేయస్సు కోసం ఎంతో గొప్పగా పనిచేయడం జరిగింది. కృష్ణా డెల్టా వ్యవస్థ పట్ల ఆయనకు సంపూర్ణ అవగాహన ఉండేది. ఇరిగేషన్ అధికారులతో ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ, , కాలువల నిర్వహణకు వారికి సలహాలిస్తూ, రైతు ప్రయోజనాలను కాపాడారు. గుండేరు డ్రెయిన్‌ను కృష్ణా నదిలో కలిపేందుకు గాను వారు చేసిన కృషి వల్ల, 15 గ్రామాలు ముంపు బారి నుండి కాపాడగలిగారు. దాని వల్ల కంకిపాడు, ఉయ్యూరు, నిడుమోలు, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని పంట భూములు ముంపుకు గురి కాకుండా వీలయింది. ఆ విధంగా వారి నిరంతర కృషి వల్ల కృష్ణా డెల్టా సమస్యల గురించి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని కూడ వేయడం జరిగింది. ఈ ఉపసంఘం చేసిన సిఫార్సుల వల్ల 90 వేల ఎకరాలు ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనడం జరిగింది. అంతేకాకుండా వారి కృషి వల్ల బందరు కాలువ, రైస్ కాలువ, కె.సి.పి. కాలువ ఇంకా అనేక వంతెనల నిర్మాణాలు రావడం జరిగింది. ఇవన్నీ రావడం వల్ల ఉయ్యూరు నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రాకపోకలు మెరుగయ్యాయి. అంతేకాకుండా ఉయ్యూరులో బై--పాస్ రోడ్డు పూర్తి కావడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆ విధంగా చేసినందువల్ల ఆ ప్రాంతంలో షుగర్ క్రషింగ్ సీజన్ సమయంలో రైతుల ఇబ్బందులు చాల వరకు తొలగాయి. తన నియోజకవర్గంలోని కె.సి.పి. చక్కెర ఫ్యాక్టరీ ఎప్పటికప్పుడు బాగా రన్ కావడం కోసం

ఆయన చాల ప్రయత్నం చేశారు. రైతులతో ఆయన సన్నిహిత సంబంధాలను పెట్టుకునేవారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, వాటి కోసం ఆయన తీవ్రంగా కృషి చేశారు.

అదే మాదిరిగా, విద్యుత్ ఛార్జీలపై వేసిన సభా సంఘానికి ఆయన ఎప్పటికప్పుడు మంచి సజెషన్స్ ఇచ్చారు.

1992వ సం. లో ఉయ్యూరు చుట్టు ప్రక్కల వరదలు వచ్చినపుడు చాల గ్రామాలు మునిగిపోయాయి. అప్పుడు ఆయన రాత్రింబగళ్లు గ్రామ గ్రామాన తిరిగి పునరావాస కార్యక్రమాలను చేపట్టారు. దాని వల్ల చాల ప్రాంతాల ప్రజలకు మంచి జరిగింది. ఉయ్యూరు నియోజకవర్గంలో అక్షరాస్యతా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయన చాల కార్యక్రమాలు చేపట్టారు. తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామం సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు గాను ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తన నియోజకవర్గంలో నీటిపారుదుల సౌకర్యాల మెరుగుదల కోసం, రోడ్ల సౌకర్యాల కోసం , విద్యా, వైద్య సదుపాయాల కోసం అహర్నిశలు పనిచేశారు. ఆ విధంగా పనిచేసిన వ్యక్తి ఈ రోజున మన మధ్య లేరు. ఈ అసెంబ్లీలో కాని, బయట కాని ఎప్పుడైనా మాట్లాడితే, వ్యక్తిగతంగా కాకుండా, ప్రజల సమస్యల కోసమే మాట్లాడేవారు. ప్రజల సమస్యలను తీర్చడం కోసం ప్రయత్నం చేశారు. అలాంటి వ్యక్తి మన ముందు లేకుండా పోవడం చాల విచారకరం . వారి మరణం తీరని లోటు . వారి లేని లోటు ఒక్క ఉయ్యూరు నియోజకవర్గానికే కాదు, ఒక్క కృష్ణా జిల్లాకే కాదు, యావత్ ఆంధ్రరాష్ట్రానికి తీరని నష్టం అని మీకు తెలియచేసుకుంటున్నాను .

ఒక్కొక్కసారి విధిని ఎవరూ కాదనలేరు. ఆయన్ని హైదరాబాద్‌కు తీసుకొనిరావడానికి హెలికాప్టర్ కావాలంటే , వెంటనే దానిని అరెంజ్ చేయడం జరిగింది. డాక్టర్ల పర్యవేక్షణలో వారిని ఇక్కడకు తీసుకొని వచ్చి, రెండు నెలల పాటు ట్రీట్‌మెంట్ కూడ ఇప్పించడం జరిగింది. అయితే కొన్ని కాంప్లికేషన్స్ వచ్చాయి. డాక్టర్స్ మెడికల్‌గా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఆయన్ని కాపాడుకోలేకపోయాం అని మీకు తెలియచేసుకుంటున్నాను. కాబట్టి విధిని తప్పించలేము . వారి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను. నేను పార్టీ కార్యదర్శిగా, ముఖ్యమంత్రిగా చూశాను-- వారు ఏనాడు ప్రభుత్వానికి ఇబ్బంది కల్గించే పనిని చేయమని ఏనాడు కోరలేదు. ఎప్పుడూ కూడ మంచి మాటలు మాట్లాడటమే తప్ప ఇంకొక మాట మాట్లాడేవారు కాదు. అటువంటి వ్యక్తి మరణం నాకు చాల విచారాన్ని కలుగచేస్తున్నదని మీకు తెలియచేసుకుంటున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతున్ని కోరుకుంటూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకుంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- శ్రీ అన్నే బాబూరావు గారి మృతి పట్ల కాంగ్రెస్ శాసనసభా పక్షం తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తున్నది.

అధ్యక్షా, శ్రీ అన్నే బాబూరావుగారు మృదుభాషి, సౌమ్యుడు, పది మందితో ఎప్పుడూ కూడ మంచిగా ఉండటానికి ప్రయత్నం చేసేవాడు. ఈ శాసనసభలోనే కాదు, 1985వ సంవత్సరంలో కూడ ఆయన ఇదే శాసనసభలో సభ్యులుగా ఉన్నప్పుడు, వారి సహచర్యం నాకు లభించింది. ఆయన ఎప్పుడూ కూడ ఒక అజాత శత్రువుగా మిగిలిపోయారు మరణం వరకు. ఈ శాసనసభలో వారి లేని లోటు తీరదు. ఏది ఏమైనప్పటికీ విధి బలీయమైనది. అన్నే బాబూరావుగారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మా శాసనసభా పక్షం తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, అన్నేబాబూరావుగారు విద్యుత్ ఛార్జీలపై వేసిన సభా సంఘంలో సభ్యులుగా ఉండటం వల్ల, వారితో కలిసి పనిచేసేటటువంటి అవకాశం నాకు రావడం జరిగింది. వారు ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయ్‌గా ఉండి, ఆ

తరువాత రాజకీయాల్లోకి వచ్చారు. కమిటీ మీటింగుల సమయాల్లో వారు ఎప్పుడు కూడ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు ఏ విధంగా అంతరాయం లేకుండా కరెంట్ ఇవ్వాలి, ఎన్ని గంటలపాటు ఇవ్వాలి , వారికి కరెంట్ సక్రమంగా ఇవ్వాలంటే ఏ రకమైన పనుల్ని అధికారులు చేపట్టాలి మొదలైన విషయాలన్నింటిని కమిటీ ఆయా ప్రదేశాలు తిరిగినపుడు అడగటం జరిగింది. ఇక్కడకు వచ్చిన తరువాత బయట సేకరించిన సమాచారంతో ఇక్కడి అధికారులతో సమావేశమయినపుడు చర్చించడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డులో క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉండేటటువంటి డెఫిసియన్సీ గురించి , లాసెస్ గురించి చర్చించి, బోర్డుకు లాభం వచ్చేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి, గ్రామీణ ప్రాంత రైతులను ఏ విధంగా ఆదుకోవాలనే దృష్టితో వారు క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. వారి యొక్క సాన్నిహిత్యం వల్ల నిజంగా నాకు అనేక విషయాలు తెలిసాయి.

ఉ.10.30

అటువంటి వారు ఉన్నట్టుండి చనిపోయారని తెలిసి నేను చాలా బాధపడ్డాను. నేను మా పార్టీ తరపున వారి యొక్క ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి ఫ్యామిలీ మెంబర్సుకు నా యొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید سجاد- اسپیکر صاحبہ ا نا بابوراؤصاحب کے انتقال پر تحریک تعزیت پیش کی گئی ہے میں اور ھماری پارٹی اسکی تائید کرتی ہے- مرحوم کے افراد خاندان کے رنج و غم میں ھم بھی برابر کے شریک ہیں- وہ ایک اچھے سیاستدان تھے وہ ھمارے ساتھ بہت مل جھلکر رہتے تھے- عوامی مسائل پر ھمارے ساتھ اکثر بات چیت کرتے تھے- ان کے انتقال پر ان کے افراد خاندان کے ساتھ میں اور ھماری پارٹی ان کے غم میں برابر کی شریک ہے اور ھم ان کے افرار خاندان کے ساتھ اظہار ھمدردی رکھتے ھیں-

---

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) ః- అధ్యక్షా, శ్రీ అన్నే బాబూరావు గారి అకాల మృతి పట్ల సిపిఐ(ఎం) పార్టీ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోంది. శ్రీ బాబూరావు గారు స్నేహశీలి, ప్రజల మనిషి. వివిధ స్థాయిలలో అంచెలంచెలుగా ఎదిగి శాసనసభలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీ బాబూరావు గారి మృతి పట్ల సిపిఐ(ఎం) విచారం వ్యక్తం చేస్తూ దుఃఖసాగరంలో ఉన్న వారి కుటుంబానికి మా పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ః- అధ్యక్షా, మనందరికీ ఎంతో ప్రీతిపాత్రులుగా ఈ శాసనసభలో దాదాపు 11 సంవత్సరాలు చాలా చక్కగా కంట్రిబ్యూట్ చేసి, సభకు ఒక నిండుదనాన్ని చేకూర్చి, ఎంతో కృషి చేసిన అన్నే బాబూరావు గారి మృతి పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

అధ్యక్షా, బాబూరావు గారితో నాకు 25 సంవత్సరాల సుదీర్ఘమైన స్నేహం, అనుబంధం ఉంటూ వచ్చింది. ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలందరూ కూడా చెప్పారు. ఆయన నిజంగా అజాత శత్రువు. ప్రతి ఒక్కరినీ ప్రేమించడమే తప్ప ద్వేషించడం తెలియనివ్యక్తి. శాంత స్వభావుడు. సమాజంలో అందరితో సహజీవనం చేయాలని, కులాలకు మతాలకు, వర్గాలకు అతీతంగా పనిచేస్తూ వుండే వారు.

వారిది, నాది కూడా స్వగ్రామం ఉయ్యూరు. వారి తండ్రి, మా పెద్దలది యనమద్రు గ్రామం. ఇద్దరం ఉయ్యూరులో ఉండేవారం. వారు ఎలక్ట్రికల్ ఇంజనీరుగా ఉద్యోగం చేస్తూ నెల్లూరు జిల్లాలో వేలాది మంది ప్రజల యొక్క అభిమానాన్ని, రైతుల యొక్క ప్రేమను చూరగొన్నారు. ఉద్యోగం చేసే రోజులలో మనం మామూలుగా గమనించే విధంగా కాకుండా రైతు బిడ్డగా ఆయన ఎవరు అడిగినప్పటికీ వెంటనే పాజిటివ్‌గా స్పందించి, సహకరిస్తూ నెల్లూరు ప్రజలకు చాలా సన్నిహితులుగా ఉండేవారు. తర్వాత వారి తండ్రి గారికి వయసు మీదపడి అనారోగ్యం కలిగితే వారికి భారం తగ్గించడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చి, ఎంతో సహకరించి, వ్యవసాయం, వ్యాపారం చేసిన పరిస్థితులు. ఎంతో చక్కని భావాలతో ఉండేవారు. మంచి విధానాలు, రాజకీయ పక్షాలు, మంచి నడవడిక గల నాయకులకు మద్దతుగా ఉండేవారు. క్రియాశీలక రాజకీయాలలో, ప్రత్యక్ష రాజకీయాలలో పెద్దగా ఆసక్తి చూపేవారు కారు. నేను శాసనసభ్యునిగా ఉండగా 1980లో అంజయ్య గారి హయాములో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగినపుడు ఆయనకు ఇష్టం లేకపోయినా అటువంటి ఒక మంచి వ్యక్తిని ప్రజారంగంలోకి తీసుకురావాలని ఉయ్యూరు సర్పంచిగా నిలబెట్టడం జరిగింది. వారు ఉయ్యూరు పంచాయతీని చాలా చక్కగా అభివృద్ధి చేశారు. ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్సు, రహదారులు వంటి అనేకమైన చక్కని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో ఒక మంచి గుర్తింపును పొందారు. ప్రజలందరితో చక్కగా స్నేహంగా ఉంటూ, సత్సంబంధాలు కొనసాగిస్తూ అధికారులతో సౌమ్యంగా డీల్ చేస్తూ వుండేవారు. దానిని గమనించే తర్వాత మళ్లీ వారిని శాసనసభ్యునిగా అన్నగారు రామారావు గారు అవకాశం ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు శాసనసభ్యునిగా 3 సార్లు ఎన్నికై ఉయ్యూరు నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారు. ఎన్నో గ్రామాలలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఈ రోజుకూ ప్రజలందరకూ కళ్లకు కట్టినట్లు ఉన్నాయి. ఎన్నో దశాబ్దాలుగా ఉన్న సమస్యలను సైతం చాలా చక్కగా పరిష్కరించారు. హైదరాబాదులో ఉండే ప్రభుత్వ సహకారంతో బందరు కాల్వ మీద బ్రిడ్జీ, కాసనేనివారి పాలెం వద్ద కాలవ మీద గ్రామస్థులు చెరుకు తోలుకోడానికి దోహదం చేస్తూ బ్రిడ్జీని నిర్మాణం చేయించారు. అలాగే లంకపల్లి, గురివిందపల్లి వద్ద రూ.30 లక్షల వ్యయంతో బ్రిడ్జీ నిర్మాణం చేశారు. ఆయనకు అభివృద్ధి కార్యక్రమాలంటే ఎంతో ఆసక్తి వుండేది. ఎవరినీ విమర్శించడం గానీ, ఇతర పార్టీలను విమర్శించడం గాని చేసేవారు కారు. ఎంతసేపూ అభివృద్ధి, అభివృద్ధి. ప్రత్యేకంగా జన్మభూమి కార్యక్రమాలను ఎంతో స్ఫూర్తితో చేసి, గ్రామస్థులను ముందుకు తీసుకువచ్చి చక్కగా విరాళాలు కట్టించి, ఏగినపాడు వద్ద బ్రిడ్జి, ఉయ్యూరులో బ్రిడ్జి శాశ్వతంగా ఉండేలా కట్టించారు. చిన్నచిన్న హరిజన వాడలకు గాని, కుగ్రామాలకు గానీ ఫుట్‌పాత్ బ్రిడ్జీల నిర్మాణాలు చేయించారు. కుమ్మమూరు వద్ద గాని, యాకమూరు వద్ద గాని, ఆళ్వారుపాలెం వద్ద గాని, పాములపాటివారి పాలెం, అయినపాలెం, కె.మాలపల్లి వంటి చోట్ల ఒక్కొక్కటి రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకూ వ్యయంతో ఫుట్‌పాత్ బ్రిడ్జీలను నిర్మించి ప్రజల హృదయాలలో శాశ్వత స్థానాన్ని పొందారు. అట్లాగే విద్యా సౌకర్యాలు, రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, పంట కాల్వల మరమ్మతులు ఎన్నో చేసి రైతుల సదుపాయాల కోసం కలెక్టరుతో, ఇంజనీర్లతో మాట్లాడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అట్లాగే ఉయ్యూరులో పేదవారైన మైనారిటీ ప్రజల కొరకు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పదిన్నర లక్షల రూపాయల వ్యయంతో షాదీఖానా నిర్మించారు. పేదవారికి ఇళ్లు కట్టించడానికి, ఇళ్ల స్థలాలు సమకూర్చడానికి చాలా ఖర్చు చేశారు.

అటువంటి బాబూరావు గారు మరణించడం చాలా దురదృష్టకరం. ఆయనను ఏ విధంగానైనా బ్రతికించుకోవాలని ముఖ్యమంత్రి గారు హెలికాప్టరు పంపించారు. ప్రతి రెండుమూడు రోజుల కొకసారి ముఖ్య మంత్రి గారు వారి ఆరోగ్యం గురించి వాకబు చేసేవారు. చాలా పర్యాయాలు మేము కూడా వెళ్లడం జరిగింది. సోమరాజు గారు, వారి టీము డాక్టర్లు వారి ప్రాణాలను కాపాడాలని చాలా కృషి చేసినప్పటికీ, చివరకు భగవంతుడు దయ లేకుండా తీసుకువెళ్లడం జరిగింది. కనకదుర్గ గుడి

ట్రస్టుబోర్డు అధ్యక్షులుగా వుంటూ, దేవాలయ ప్రాంగణాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు. ఆయన చాలా 'పయస్ పర్సన్ '. విద్యుత్ కమిటీలో కూడా ఎన్నడూ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడకుండా, బాధ్యతగా ఉంటూ కమిటీ రిపోర్టు అందజేసే ప్రోగ్రాములో పాల్గొని, సభ్యునిగా చక్కగా కంట్రిబ్యూట్ చేసిన మంచి లెజిస్లేటర్ ఆయన. ఆయన అకాల మరణం ఉయ్యూరుకే కాక మొత్తం కృష్ణా జిల్లాకే, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, తీరని లోటు.

ఉ.10.40

అయితే భగవంతుని నిర్ణయాన్ని కాదనలేని పరిస్థితి. వారి కుటుంబ సభ్యులకు తమ ద్వారా నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ , ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. ఉదయభాను (జగ్గయ్యపేట) : అధ్యక్షా, కృష్ణా జిల్లా ఉయ్యూరు నియోజకవర్గం ద్వారా మూడుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై పని చేసిన శ్రీ అన్నె బాబూరావు గారి మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. బాబూరావుగారు చాలామంచి మనిషి. ఆయన మితభాషి, నిగర్వి, శాంతిస్వభావుడు. వారు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాల్లో మంచి సూచనలు చేసేవారు. వ్యవసాయ రంగానికి సంబంధించి, రైతులకు గిట్టుబాటు ధరలు యిప్పించే విషయంలో , విద్యుచ్ఛక్తి విషయంలో, ఆయన తన అపారమైన అనుభవంతో ఎన్నో మంచి సూచనలు యిచ్చేవారు. ముఖ్యంగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో ఎంతో కృషి చేసి, ఒక రాజకీయవేత్తగా అందరి మన్ననలను వారు పొందగలిగారు. అటువంటి మంచి వ్యక్తిని పోగొట్టుకోవడం దురదృష్టకరం . వారి కుటుంబసభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) : అధ్యక్షా, అన్నె బాబూరావు గారి మృతి కృష్ణా జిల్లాకే తీరనిలోటు . ఆయన అజాత శత్రువు. వారికి కొన్ని సబ్జెక్ట్స్‌పై పూర్తి అవగాహన వుండేది. విద్యుచ్ఛక్తి, డ్రైనేజ్ వ్యవస్థలకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమాల్లో వారు పూర్తి అవగాహనతో పాల్గొనేవారు. వారు తమ నియోజకవర్గాభివృద్ధికి చాలా పాటుపడ్డారు. ఆయనకు ఇది రెండవసారి హార్ట్ ఎటాక్ రావడం . మొదటిసారి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఆపరేషన్ చేయించుకున్నారు. క్రిందటి సమావేశాల్లో వారు నా ప్రక్కనే కూర్చొని, ప్రతిరోజు తన ఆరోగ్యం బాగాలేనట్లుగా నాతో చెప్పేవారు. ప్రతిరోజు చెకప్ కొరకు వెళ్లే వారు. వారికి ఉయ్యూరు పట్టణంలో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు, ప్రభుత్వం ఊహించని రీతిలో సహాయం అందించినప్పటికీ, వారు 40 రోజులు బెడ్‌పై వుండి , డాక్టర్స్ వారి ప్రాణాలు కాపాడడానికి ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేక, చనిపోవడం జరిగింది. ఆయనలేని లోటు చెప్పనలవి కానిది. ఆయన తన నియోజకవర్గంలోని కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో చాలా సహాయపడ్డారు. ఆయన డ్రైనేజ్ విషయంలో, రోడ్ల విషయంలో, విద్యుచ్ఛక్తి విషయంలో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాల్లో ఎంతో పట్టుతో మాట్లాడేవారు. తక్కువగా మాట్లాడి ఎక్కువగా పనిచేసే వ్యక్తి ఆయన. ప్రజాస్వామ్యంలో ఉయ్యూరు నియోజకవర్గ చరిత్రలో అంతవరకు ఎవరూ రెండవసారి ఎంఎల్‌ఏగా గెలవలేదు. బాబూరావుగారు మాత్రం మూడు సార్లు ఎంఎల్‌ఏగా ఎన్నుకోబడ్డారు. వారు ఎంతగా ప్రజలకు సేవచేసి, వారి అభిమానానికి పాత్రులయ్యారనేది దీన్నిబట్టి తెలుస్తోంది. మనం ఒక మంచి వ్యక్తిని పోగొట్టుకున్నాము. మంచి అవగాహనతో ప్రజలకు సహాయం చేసిన మహామనీషి ఆయన. ఆయన తన కుటుంబాన్ని కొడుకులకు అప్పగించి పూర్తిగా రాజకీయాలకు అంకితమయ్యారు. 24 గంటలూ తెలుగుదేశం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీకి మంచి

పేరు తెచ్చారు. అటువంటి మహనీయుడు మనమధ్య లేకపోవడం విచారకరం . ఆయన నాకు మంచి స్నేహితుడు. కాంట్రవర్సీస్ లేని వ్యక్తి, సహాయం చేసే వ్యక్తి . వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ , ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. కోటేశ్వరరావు (మధిర) : అధ్యక్షా, బాబూరావు గారి మృతి చాలా దురదృష్టకరం . వారు అందరితో సత్సంబంధాలు వున్న వ్యక్తి . ఆయన రాజకీయాల్లో అజాత శత్రువు . వారిని కోల్పోవడం నిజంగా దురదృష్టకరం . కేవలం ఉయ్యూరు నియోజకవర్గానికే కాకుండా ఈ రాష్ట్రానికే బాబూరావు గారి మృతి తీరని లోటు . అనేక విషయాల పట్ల చక్కని అవగాహన గల సీనియర్ శాసనసభ్యుడు ఆయన. వారు కొంత కాలం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పని చేసి వున్నందున ఆ రంగం పట్ల చక్కని అవగాహనతో మాట్లాడేవారు. వారితోపాటు నేను కూడా శాసనసభా కమిటీలో సభ్యునిగా వున్నాను. ఉయ్యూరు నియోజకవర్గంలో మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా ఎన్నికయి, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కృష్ణా జిల్లాలో వారు చాలా చిరస్మరణీయులు, మార్గదర్శకులు అని మనవి చేస్తున్నాను. మనందరికీ, ఈ రాష్ట్రానికి వారి మరణం తీరని లోటు . ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ యస్. అరుణ: సీనియర్ నాయకులైన శ్రీ అన్నె బాబూరావు గారి ఆకస్మిక మరణం అందరికీ దిగ్భ్రాంతిని కలిగించింది. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి ఆ రోజున హెలికాప్టర్‌లో డాక్టర్స్ టీమ్‌ను పంపించడం జరిగింది. ఎంతో కష్టపడి రెండు నెలలు డాక్టర్స్ ట్రీట్ చేసినప్పటికీ వారు మరణించడం జరిగింది. మూడుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికయి ఉయ్యూరు నియోజకవర్గాన్ని అబివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి శ్రీ అన్నె బాబూరావు గారు. అటువంటి సీనియర్ నాయకులు నేడు చాలా అరుదుగా కనబడతారు. ఉయ్యూరు నియోజక వర్గ ప్రజలకు ఆ రకంగా సేవ చేసే సీనియర్ నాయకులు దొరకడం చాలా కష్టం . వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ , వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, రాబోయే కాలంలో రాజకీయాలకు అంకితమైన కుటుంబాల వారికి ఆయురారోగ్యాలు, విజయాలు చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు (ముదినెపల్లి) : అధ్యక్షా, అన్నె బాబూరావుగారు మూడుసార్లు ఉయ్యూరు నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. వారి మరణం ముఖ్యంగా మా జిల్లాకు తీరని లోటు అని మనవి చేస్తున్నాను. వారు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాల్లో జిల్లా అభివృద్ధి కోసం ఎంతో మంచి సూచనలు చేసేవారు. ఉయ్యూరులో బ్రిడ్జ్ నిర్మాణం విషయంలో, ధాన్యం సేకరణ విషయంలో వారు ఎంతో కృషి చేశారు. వారు స్వయంగా మిల్లర్ అయినందున , యఫ్‌సిఐ ద్వారా ఏవిధమైన నష్టం జరుగుతోందీ, ఏ విధంగా అరికట్టాలనే విషయంలో చక్కటి సలహాలు యివ్వడం జరిగింది. విద్యుచ్ఛక్తి రంగంలో, వ్యవసాయరంగంలో రైతులకు అనేక రకాల సేవలు చేసిన బాబూరావు గారు చనిపోవడంవ అనేది నాకు వ్యక్తిగతంగా చాలా నష్టం .

ఉ.10.50

ఏది ఏమైనా భగవంతుడు వారిని తీసుకువెళ్లినందుకు చింతిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి) : అధ్యక్షా, అన్నె బాబూ రావుగారి ఆకస్మిక మరణానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన జూన్ 30వ తేదీన చనిపోవడం జరిగింది. ఆయన, నేను ప్రక్క ప్రక్క సీట్లలో కూర్చుంటూ వుండడంవల్ల ఆయనతో నాకు ఎక్కువ చనువు వుండేది. ఆయన చాలా మృదు భాషి. వినపడీ వినపడకుండా నిదానంగా మాట్లాడేవారు. మేము ఇద్దరం ప్రక్క ప్రక్కనే వుండడంవల్ల వున్న చనువుతో నాతో అంటూ వుండేవారు. '10 సంవత్సరాల క్రితం నేను ఆపరేషన్ చేయించుకున్నాను, ఇప్పుడు మళ్లీ కొద్దిగా ఇబ్బందిగా ఉంటోందని' ఆయన అప్పుడప్పుడు చెబుతూ వుండేవారు.

అయితే ఉయ్యూరు నియోజక వర్గంలో ఎక్కువగా కాలువలు వున్నాయి. కాలువలకు ఆ ప్రక్క నుంచి ఈ పక్కకు రవాణా సౌకర్యానికి ఆయన కట్టించిన వంతెనలు చూస్తే, నియోజక వర్గ అభివృద్ధి ఏ మేరకు చేసారనేది తెలుస్తుంది. అలాగే శ్రీకాకుళం జిల్లా, ఆముదాల వలసలో ఒక రైస్ మిల్ తీసుకుని, రైస్ మిల్లర్లకు స్ఫూర్తిని కలుగజేసిన వ్యక్తి. అంతే కాకుండా ఆయన కనకదుర్గమ్మ భక్తుడు. ఆయన భక్తికి తగినట్లుగానే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి ఆయనను ఛైర్మన్‌గా చేయడం జరిగింది. ఆయన ఛైర్మన్‌గా వున్న కాలంలో ఇంచుమించు రు.2.00 కోట్లు ఖర్చు పెట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఈవాళ ఎవరు టెంపుల్‌కు వెళ్లినా ఆయన చేసిన అభివృద్ధి మనకు కనపడుతుంది.

అలాగే ఆయన రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు. రైతు సమస్యల మీద అసెంబ్లీలో తరచుగా మాట్లాడుతుండేవారు. ఎలక్ట్రిసిటీ సబ్జక్ట్ మీద చర్చ వున్నపుడు 'తప్పనిసరిగా నా పేరు ఇవ్వండి, నాకు అనుభవం వుంది, నేను మాట్లాడతాను' అని ఎన్నోసార్లు ఎలక్ట్రిసిటీ మీద ఆయనకు వున్న అనుభవాన్ని గురించి చెప్పడం జరిగింది. అటువంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, ఆయన మృతి ఉయ్యూరు నియోజక వర్గానికే కాకుండా, కృష్ణా జిల్లాకే కాకుండా, యావత్ రాష్ట్రానికే తీరని లోటు. సత్‌సాంప్రదాయాలున్న ఒక శాసన సభ్యుడిని మనం కోల్పోయాము. వారి ఆకస్మిక మరణానికి, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) : మేడమ్ స్పీకర్, మిత భాషి, మృదు స్వభావి, సౌజన్యశీలి అయిన ఉయ్యూరు శాసన సభ్యులు శ్రీ అన్నె బాబూరావు గారు జూలై 1వ తేదీ, ఆదివారం నాడు మరణించడం చాలా దురదృష్టకరం. 11వ శాసన సభలో చాలా నెమ్మదిగా, నిదానంగా, ఆచి తూచి ప్రవర్తించే హుందా కలిగిన వ్యక్తి అన్నె బాబూరావు గారు ఇక మన మధ్యలో లేరు అనే విషయం చాలా బాధాకరమైనది.

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన అన్నె బాబూరావుగారు ఉయ్యూరు సర్పంచ్‌గా జీవితాన్ని ప్రారంభించి, కృషితో, పట్టుదలతో, కర్తవ్య పరాయణతతో, దీక్షాదక్షతలతో, నిజాయతీతో, చిత్తశుద్ధితో, ఆహర్నిశలు కృషి చేసి 3 సార్లు ఆ నియోజక వర్గం నుంచి ఎన్నికయ్యారు. అంతే కాకుండా ప్రజలకు అందరికీ అందుబాటులో వుండి, ఎంతో సన్నిహితంగా మెలుగుతూ, వారి బాధలు తీర్చడంలో ఆహర్నిశలూ కృషి చేసారు. వారి మరణం ఆ నియోజక వర్గానికి, ఆ జిల్లాకు కూడా తీరని లోటు. అన్నె బాబూరావుగారి జీవితాన్ని పరిశీలిస్తే రెండు విషయాలు మాకు జ్ఞాపకం వస్తాయి. The life of a politician is not measured by the years he lives, but for the sacrifices he does to his fellow beings. ఒక రాజకీయ నాయకుడు ఎన్ని సంవత్సరాలు జీవించాడు అనేది ముఖ్యం కాదు, ఆయన సమాజానికి ఎంత సేవ చేసాడనేది ముఖ్యం.

"నరం పతిత కాయోపి, యశః కాయేన జీవతి"

అన్నె బాబూరావుగారి భౌతిక కాయం నశించిందేమో కాని, ఆయన కీర్తికాయం మాత్రం నశించలేదనేది నగ్న సత్యం. ఆయన మరణం వల్ల వారి కుటుంబానికి జరిగిన నష్టానికి, బాధకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, శక్తిని కలుగజేయాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : శ్రీ అన్నె బాబూరావుగారు 1985, 1994, 1999 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో ఉయ్యూరు నియోజక వర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు 1981వ సంవత్సరంలో ఉయ్యూరు సర్పంచ్‌గా పనిచేసారు. ఈయన తన నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి, కృష్ణా జిల్లా సమగ్ర వికాసానికి నిర్విరామంగా కృషి చేసారు. వీరు గ్రామీణ పేదల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తూ నియోజక వర్గంలోని ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. వీరు తీవ్ర గుండె పోటుకు గురై, 2001 జూన్ 30వ తేదీ నాడు మరణించారు. వీరి వయసు 63 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

" ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ అన్నే బాబూరావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

MADAM SPEAKER:-The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 10.56 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 14th September, 2001.)